# తప్పనిసరి

**నీతి అభిమానం అనే మమకారంలోపడి నీవెంత దహించుకుపోతున్నావో అలాగే ఆనందం, ఆహ్లాదం అనే వ్యామోహాల్లోపడి ప్రపంచం ఆనందిస్తూంది. నీ దుఃఖం ప్రపంచానికి ఆనందం.**

★ కథానిక

'ఆ! కృష్ణవేణీ! ఈ చీకట్లో యీ వేళప్పుడు, ఇంత గాభరాగా వచ్చావేం? రా పాపం లోపలికి. కూర్చో. చాలా అలసిపోయినట్లున్నావు.'

'ఏమీ లేదు...'

'ఊహు, ఏదో ఉంది. ఎప్పుడూ రాని దానవు ఇలాగు ఆకస్మత్తుగా రావడానికి యేదో కారణం ఉంది...'

'ఏమీ లేదు...'

'నీవు లేదని దాస్తున్నా హృదయానికి అద్దమైన నీ ముఖం చెప్తూఉంది. నీళ్లు చిమ్మిన నీ కళ్లు, గద్గదమైన నీ కంఠస్వరం. లోతుబారి నల్లనైన నీ చెక్కిళ్లు. వాడిపోయిన నీ శరీరం...దేనిగురించి యెంత విచారించావో ఏదీకూడా నా దగ్గర దాచవని నీవు చేసిన వాగ్దానం మరచిపోయావా? ఏదో బాధ పడుతున్నావు. ఇదిగో చూడు, నీ ఆవేదన భరించలేక యెట్లా నా కళ్ల నీళ్లు చిమ్మాయో...'

'వద్దు బాబూ... వద్దు...మీపాదాలు పట్టుకుంటాను. నీచురాలనైన నేనెంతయినా యేడుస్తాను. ఎటువంటి దుఃఖాన్నయినా భరిస్తాను. ఎటువంటి కష్టాలయినా పడతాను ..గాని మీరు విచారపడితే నేను భరించలేను. ధనికవర్గంలో నిండి ధనంతో కూడుకున్న జనానికేగాని నాలాంటివాళ్ళని యీ రాతిగుండె లోకం యెంతయినా హింసిస్తుంది; దాసీలుగా, విలాసినులుగా, వేశ్యలగా ఇంకా ఎన్నో విధాలగా వాడుకుంటుంది. ప్రపంచంలో దేనినైనా కొనే యముడు డబ్బు. ఆడదానికి ఆభరణమైన అభిమానాన్ని దోచుకున్న యీ డబ్బు ఇంకేమి చేయలేదు. ప్రభూ, డబ్బు ధనికప్రపంచం అతి క్రూరంగా బంధించి చిత్రవధచేసి నా మానాన్ని దోచుకుంది. నీచురాలను పరమపవిత్రమైన మీ మనోహర దేహాన్ని అంతకన్నా పవిత్రమైన మీ హృదయాన్ని ప్రేమించాను. ప్రేమించడానికి తగనిదాన్నని తెలిసుండికూడా ప్రేమించాను గాని యీ ప్రేమ బాహ్యసౌఖ్యాన్ని కోరదు. కోరలేదు. మీ కాళ్ళకు నివాళీ పట్టడానికికూడా తగదు.

'హా! కృష్ణవేణీ, వద్దు. నా కాళ్ళకు నమస్కరించి నన్ను బాధించకు. దయాదాక్షిణ్యంలేని యీ ప్రపంచం, నీ నీతిని నీ మానాన్ని మింగిన విషయం మరచిపో. ఈ రాతిగుండె లోకాన్ని యేమనడం, నిజమే ప్రపంచం నీతిమార్గం చూపటం లేదు. సరికదా అవనీతిని అభివృద్ధిచేస్తూంది. దరిద్రులను వారికివారే మోసం చేసుకొని వారికివారే ఉరపోసుకొనేటట్టుగా చేస్తూంది. నీ అమూల్య మానాన్ని దోచుకుందంటే అందులో ఆశ్చర్యంలేదూ అబద్ధమూలేదు. గాని యీ క్రూరత్వం నిన్నెంతో బాధించి, ఏడ్పించి జీవితంమీద అసహ్యం, విరక్తి కలిగించి నిన్ను నీవే మింగేటట్లు చేస్తూంది. తానేమైనా విచారిస్తుందా లేక పశ్చాత్తాప పడుతుందా? యధావిధిగా తనపని మరీ నిరాటంకంగా చేసుకు పోతుంది. నీలాంటి పవిత్ర జీవులు యెంతోమంది వారి ప్రాణాలు బలిచ్చారు. నీతి అభిమానం అనే మమకారంలోపడి నీవెంత దహించుకు పోతున్నావో అలాగే ఆనందం, ఆహ్లాదం అనే వ్యామోహాల్లో పడి ప్రపంచం ఆనందిస్తూంది. నీ దుఃఖం ప్రపంచానికి ఆనందం వేణీ! యేడవకు

కథకుడు :

జె. డి. ప్రసాదరావు

పరాయి ప్రపంచంతో నీకెందుకు? ఈ పాడు ప్రపంచాన్ని లెక్కచేయను. దానితో నాకు సంబంధంలేదు. మానవ ద్రోహానికి భరించలేక, ప్రపంచ బాధలకు ఓర్చలేక కొట్టుకొంటూవున్న నీ పవిత్ర అంతరాత్మకి శాంతి కలుగ జేయటంకన్నా నేనేమి చేయగలను... వేణీ నీ పరితాపంలో అగ్నిపరీక్ష పొందిన సీతామహాలక్ష్మికన్నా పవిత్రురాలవు. నీ ప్రేమ సావిత్రి ప్రేమకన్నా వేయిరెట్లు ఎక్కువయినది... నీపవిత్ర హృదయాన్ని నీపవిత్ర ప్రేమను అశ్రుతర్పణతో అందుకుంటున్నాను...'

ప్రభూ! ఆ కన్నీళ్లేమి? ... ప్రపంచంతో పోరాడలేక శక్తి విహీనురాలైన నా కోసం యెంత త్యాగం చేయబోతున్నారు. వద్దు ప్రభూ వద్దు. నన్ను అంటకండి ... పానిదానను ...నావిషపు శరీరం మీకు ద్రోహం చెయ్యనివ్వకండి. దానిని ముట్టి మీ పవిత్రజీవిత కలిసం బ్రద్దలుచేసుకోకండి. ఈవిచార హృదయ భారానికి తోడు మీ పవిత్ర ప్రేమభారం నామీదవేసి నన్ను మరీ కృంగి బాధపడేటట్టు చేయకండి ... ప్రభూ తమరెంత కరుణాత్ములు. నాకోసం, కులటను. ఎంత త్యాగం చేయబోతున్నారు. వద్దు ప్రభూ వద్దు ... నా విషాదదుఃఖ జీవితానికి తమ జీవితం లంకెపెట్టి మీరెందుకు విచారించాలి, నా బాధలో భాగస్వాములవాలి, దుఃఖాన్ని పంచుకోవాలి వద్దు ప్రభూ, వద్దు అదిగో! అబ్బ! అదిగో నా శిరస్సునలంకరించిన మీ కరుణాకటాక్ష చుక్కలు ... వాడికత్తి వలె నా తలను, హృదయాన్ని నా శరీరాన్ని ముక్కముక్కలుగా కోస్తు

స్నానయో! ప్రభూ. భరించలేను ... తమ ప్రేమ, ఆదరణ, దయ, సానుభూతి కరుణ ... భరించలేను.

'వేణీ! నీ యేడ్పులు వినలేను. ఈ మంచంపై చేరబడి కాసింత తెప్పరిల్లి అన్ని విషయాలు ఆలోచిస్తాను. దుఃఖించి దుఃఖభాజనమైన నీ జీవితం మరీ దుఃఖ భాజనం చేసుకోకు ... హా వేణీ! తెలివితప్పావా? సున్నితమైన నీ దేహం, అతి మృదువైన నీ హృదయం యీ రాక్షసి ప్రపంచంలో యెంత బాధ పడ్డాయో! ఎంత భరించలేక పోయాయో! హా.

* * *

'ఎవరయ్యా లోపల, తలుపు బద్దలయ్యేటట్టు బాదినా తీయరేమి ... ఏమయ్యా.'

'గౌరీపతి మీరేనా?'

'అవును.'

'లయిటు సరిగ్గా చూపవోయి, 295 అ మీవృత్తేమిటి?'

'నేనా? చిత్రకారుడను...'

'ఊహూ. మంచి చిత్రకారుడులాగే ఉన్నావు. సరే... ఎందుకయ్యా ఏడుస్తావు? కళ్లవెంటనే నీళ్లెందుకు కారుస్తావు. మేమేం కొట్టామా తిట్టామా... మాకు అపవాదులు తెచ్చేది మీలాంటి మగవాళ్లే ... సరే కళ్ళ నీళ్లు తుడుచుకో చాలా గ్రంథ ముంది.'

'నా దుఃఖానికి నేను యేడుస్తుంటే మీరెవరు నన్ను బెదిరించడానికి రాత్రి వేళ గోరుచుట్టుపై రోకటిపోటులాగు నన్నెందుకు బాధ పెడతారు?'

'నేనెవరో తెలియదా? తీరా నా దుస్తులైనా తెలియజేయ లేదా? పాపం కన్నీళ్లతో నిండిన నీకళ్ళకు మసక కలిగింది కాబోలు. దానికేంలే ఇప్పుడు నీయిల్లు సోదాచేయాలి...'

'నా యిల్లా? యెందుకు? నేనేమి నేరం చేసానని. ఈ అర్ధరాత్రప్పుడు వద్దు బాబూ. మీకాళ్లు పట్టుకుంటాను. విచారంతో నిండిన నా హృదయానికి మరీ బాధ పెట్టకండి. మీ కెంతో పుణ్య ముంటుంది.'

'ఏమయ్యా మా ఉద్యోగ ధర్మాలకు అడ్డు పెడుతున్నావు. ఏం, కమ్యూనిష్టువా యేమిటి? ... అడ్డు చెప్పకు. నేను అడిగే దానికి తిన్నగా జవాబియ్యి...'

'కమ్యూనిష్టు ... ప్రభుత్వం నిరంకుశం ... అధికారం అనివార్యం ... ఉద్యోగధర్మం ఉయ్యాల ఊగులాట... కళాసేవకుడను ధర్మానికి అడ్డుపడే అసామాను కాను. అడగండి మీకే భోగట్టా కావాలో. రాత్రియినాసరే యూలిపట్టి నా చిత్ర పటాలతో నిండిన యీ చీకటిగది కూడా సోదా చేసుకోండి. నేను అడ్డు పెట్టను. కానీయండి మీపని.'

'సరే చెప్తున్నాను విను ... కృష్ణవేణి అనే ఒక నేరస్తురాలు యీ యింట్లో దాగుందని మాకు చోకీ దొరికింది. ఆమెను తిన్నగా వప్పజెప్పు.'

'ఎవరు కృష్ణవేణి? నేరస్తురాలా? కాదు. ఎవరో మీరు పొరపాటు పడుచున్నారు.'

'ఏమయ్యా మేము పొరపాటు పడడం ఏమిటి?...ఇ.... ఎందుకయ్యా అంత వణికిపోతున్నావు? . చెప్పు నిన్నేమీ బాధించం. ఆదొంగను మాకు వప్పజెప్పు ఏమీ తెలియనట్టు యెందుకు నటిస్తావు... ఏడవకు పతీ. మగవాడివి. నీకు కన్నీళ్లెందుకు? కృష్ణవేణి ఎవరో తెలుసునా? ఏంచేసిందో తెలుసా? అది ఒక సానిది. 15 రోజుల క్రితం ఒక ధనికుడైన ఒక విటుని మోసం చేసి బంగారపు చేతిగడియారం, రెండువందల రూపాయలతో ఉన్న మనీపర్సు దొంగలాడి పలాయన మైంది.'

'మీరు చెప్పినది నిజంకాదు. నిజం కాదు. నా కృష్ణవేణి కులటకాదు. దొంగ కాదు. నా ప్రియురాలు.అతి పవిత్రురాలు......'

కూటికి గుడ్డకు కరువై ప్రపంచంలో పడరాని బాధలుపడి, దుఃఖాన్ని భరించలేక స్పృహదప్పి యిదిగో నాగదిలో యెలాగు పడివుందో చూడండి...బాధపడే ఆ అమాయకమైన ఆమె ముఖం చూస్తే తంటేమీకే తెలుస్తుంది. అనవసరంగా నిందించినందుకు మీరే విచారిస్తారు. చూడండి...

నిరుపేదతనములో పుట్టి పెరిగి, తిండికి బట్టకూ వాచిపోయి, రక్తం, మాంసం, దుమ్మూ, తోలూ వక్కచే అయి శల్యావస్థలో ఉన్న యీ అమ్మాయిని— ఈ జీవితాన్ని పోషించి, ఈ బాధలనుండి తప్పించే శక్తి మీకు లేకపోయిందిగాని ఈమె దొంగని, యీ అనాథ అడదాన్ని పట్టుకుపోడానికి వచ్చారా?—

బలహీనత నీరసానికి తోడు ఉద్రేకంతో యేదో ప్రలాపించి అలసి మతి తప్పి యీమె శుష్కశరీరం చూడండి యెంత వేడిగా కాలుతుందో—

విశ్రాంతి అన్నదే తెలియక విచారమయంతో కూడుకున్న యీ అనాథజీవికి యీసమయంలో నైనా కొంత సపర్య చేసే భాగ్యం నాకివ్వండి. నన్నూ బంధించి యీమెతోనే మీ కొట్టులో పడేయండి.

'ప్రభూ! ఏమంటున్నారు? నిర్భాగ్యురాలను. నేను నేరంచేసాను. నేరస్తురాలును నన్ను వారికి వప్పజెప్పి మరచిపొండి. మీకు నిష్కారణంగా యీదుఃఖం యీ ఆవేదన, యీ పోలీసుల బాధ కలుగ జేసాయి. పాపిష్టిరాలను—అబ్బ—దాహం...

నా చిన్నతనంలో మా తండ్రి చనిపోయిన దగ్గరనుండి తన సుఖం వక్కపెట్టి సరైనా తలంచకుండా, తన వస్తువులు, ఆభరణాలు, బట్టలు, పెట్టెలు, అన్నీ అమ్మి నన్నెంతో గారాబంగా పెంచుతూ బికారైనా నాకోసం యెన్నో అవస్థలు పడ్డ తల్లి—నా తల్లి ఆఖరు దశలో అన్నమో రామచంద్రా అంటూ జబ్బుమంచంమీద ఆహారం మందూ లేక పలవరిస్తూ ఉంటే భరించలేకపోయాను. భరించలేక సాహసించి ఏలాగైనా సొమ్ము తెచ్చి నా తల్లికి యింత ఆహారం, మందూ యిద్దామని ఒక మార్వాడీ యువకుని మోసంచేసి, బంగారపు చేతిగడియారం, మనీపర్సు తస్కరించిన మాట నిజము. గాని అప్పు

[తరువాయి 22-వ పేజీలో]